చంద్రబాబుకు అధికారం పగటి కలే!

- వచ్చే ఎన్నికల తర్వాత టీడీపీ భూస్థాపితం
- సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం
- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



పార్టీ శ్రేణులతో కలసి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు అధికారం పగటి కలగానే మిగిలిపోతుందని, మరో 30 ఏళ్ల పాటు రాష్ట్రానికి సీఎంగా జగన్ మాత్రమే ఉండాలన్నదే ప్రజలందరి అభిమతమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని శాంతినగర్‌లో దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, పట్టణ కన్వీనర్ ముస్తాక్, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, ఐదు మండలాల ఎంపీపీ, జెడ్పీటీసీ, మండల కన్వీనర్లు, సచివాలయాల కన్వీనర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలసి విప్ రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం వరకూ వేలాది మందితో బైకు ర్యాలీ చేపట్టారు. మార్గం మధ్యంలో అతిథి గృహం వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వినాయక సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో విప్ మాట్లాడారు. రాష్ట్రంలో టీడీపీ శకం ముగిసిందన్నారు. 2024 ఎన్నికల తర్వాత ప్రజలే ఆ పార్టీని భూస్థాపితం చేస్తారన్నారు. ఎన్నికల ముందు లెక్కలేనన్ని హామీలు గుప్పించడం.. ఆ తర్వాత వాటిని తుంగలో తొక్కడం బాబుకు వెన్నతో పెట్టిన విద్యగా మారిందన్నారు. 2014 ఎన్నికల్లో 50 పేజీల మేనిఫెస్టోలో 600 తప్పుడు హామీలిచ్చి మోసం చేసిన ద్రోహి చంద్రబాబు అని విరుచుకుపడ్డాడు. మహానాడులో చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలన్నీ ఉత్త బూటకమేనన్నారు. అధికారం కోసం తుప్పు నాయుడు, పప్పునాయుడు ఎంతకైనా దిగజారిపోతారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో పేదలు, పెత్తందార్ల మధ్య యుద్ధం జరగబోతోందన్నారు. దోపిడీ, దౌర్జన్యం, అరాచకం, మోసం చేసే టీడీపీ గట్టునుంటారో.. మీ సంక్షేమం, మీ బిడ్డల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తూ అన్ని విధాల మేలు చేకూర్చుతున్న సీఎం జగన్ గట్టున నిలుస్తారో తేల్చుకోవాలన్నారు. బాబు హామీలన్ని తప్పుడేవనన్నారు. కర్ణాటక మేనిఫెస్టోను కాపీ కొట్టారన్నారు. ఆయన ఇచ్చిన హామీలకంటే మెరుగ్గా జగన్ అమలు చేసి చూపిస్తున్నారన్నారు. అమరావతిలో పేదలకు కాసింత నివాస స్థలం కేటాయిస్తే చంద్రబాబు, పచ్చ బ్యాచ్ కడపుమంటతో రగిపోతున్నారని విప్ కాపు ధ్వజమెత్తారు అమరాతిలో పేదలకిచ్చే స్థలాలను శ్మశానాలతో పోల్చడం బాబు దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. ఆవ్యాఖ్యలను వెనక్కి తీసుకునే వరకూ టీడీపీ నాయకులను గ్రామాల్లోకి అడుగుపెట్టనీయొద్దన్నారు.

కాలవ ఆటలు సాగనిచ్చేది లేదు..

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు హయాంలో అటవిక రాజ్యం కొనసాగిందని విప్ ధ్వజమెత్తారు. సెల్ఫీల సుందరంగుడికి ఇవే ఆఖరి ఎన్నికలు కాబోతున్నాయన్నారు. రాయదుర్గం ప్రజలు కాలవను ఎట్టి పరిస్థితుల్లో నమ్మబోరన్నారు. సంపదకోసం మాత్రమే కాలవ వలస వచ్చిన పక్షి అని దుయ్యబట్టారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ మేకల శ్రీనివాసులు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశానికి తరలిరండి

పట్టణంలోని మార్కెట్‌యార్డులో మంగళవారం నిర్వహించే కార్యకర్తల సమావేశానికి పార్టీ నాయకులంతా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని విప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. అన్నీ మండలాల ఎంపీపీ, జెడ్పీటీసీ, మండల కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ అనుబంధ సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

కంబదూరు: మండలంలోని రాళ్ల అనంతపురం, ఎర్రబండ గ్రామాల్లో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 6 గంటలకు రాళ్ల అనంతపురం, 9 గంటలకు ఎర్రబండ గ్రామాల్లో నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ పాల్గొంటారన్నారు. కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

నేడు మంత్రి పర్యటన

కళ్యాణదుర్గం: రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ మంగళవారం మండలంలోని పలు పంచాయతీల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయ ప్రతినిధులు ఓ ప్రకటన విడుదల చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు గోళ్ల, 4 గంటలకు మానిరేవు, 4.30 గంటలకు కొండాపురం, 5 గంటలకు తిమ్మసముద్రం, 5.30 గంటలకు ముద్దినాయనపల్లి, 6.30 గంటలకు కోడిపల్లి, రాత్రి 7 గంటలకు భట్టువానిపల్లి, 7.30 గంటలకు దురదకుంట గ్రామాల్లో మంత్రి పర్యటించనున్నారు. కార్యక్రమాలకు పార్టీ మండల కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వలంటీర్లు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.

క్లుప్తంగా

సంక్షేమ రథ సారధులు వలంటీర్లు



వలంటీర్లను సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, అధికారులు

శెట్టూరు: వలంటీర్లు సంక్షేమ పథకాల రథ సారధులని మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ తిమ్మరాజమ్మ, ఎంపీపీ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ సభ్యుడు మంజునాథ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. శెట్టూరు, అయ్యగార్లపల్లి, పెరుగు పాళ్యం, ఐదుకల్లు, యాటకల్లు, చిన్నంపల్లి, లక్ష్మంపల్లి. చెర్లోపల్లి, మాకోడికి, చింతర్లపల్లి, కనుకూరు, అనుంపల్లి, తిప్పనపల్లి 13 గ్రామ సచివాలయాల్లో పిచేసే 175 మంది వలంటీర్లను సన్మానించారు. ఇందులో సేవా వజ్రా ఇద్దరు , సేవా రత్న ఐదుగురు, సేవామిత్ర 168 మంది ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంగావతి, డిప్యూటీ తహసీల్దార్ మహేశ్వర రెడ్డి, నాయకులు హరినాథ రెడ్డి, ముత్యాలు, సర్పంచులు సత్యనారాయణ రెడ్డి, విరుపాక్షిగౌడ్, ఈరన్న, వెంకటేశులు, విరుపాక్షి, వన్నూరు స్వామి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకూ న్యాయం చేస్తాం



మాట్లాడుతున్న శ్రీచరణ్

కుందుర్పి: వైఎస్సార్ కాంగ్రెస్ బలోపేతం కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకూ న్యాయం చేస్తామని మంత్రి ఉషాశ్రీచరణ్ భర్త వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీచరణ్ అన్నారు. సోమవారం మండలంలోని ఎనుములదొడ్డి, తెనగల్లు, కరిగానిపల్లి, తూముకుంట, బెస్తరపల్లి, మహంతపురం పంచాయతీల్లో ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించి పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అలాగే గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చొరవ చూపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి టీడీపీ నాయకులు ఓర్వలేక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీపై బురదజల్లుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, వైస్ ఎంపీపీ బీజప్ప, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, సర్పంచులు మహదేవమ్మ, వరలక్ష్మి, మమత, జగన్, ఎంపీటీసీలు కవిత, ఈరన్న, బసవరాజు, నాయకులు పాల్గొన్నారు.

టౌన్‌బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలి



మాట్లాడుతున్న బ్యాంకు అధ్యక్షుడు సాధు కుళ్లాయిస్వామి

ఉరవకొండ: ఉరవకొండ టౌన్ బ్యాంకు అభివృద్ధికి పాలకవర్గం తోడ్పాటు అందించాలని బ్యాంకు అధ్యక్షుడు సాధు కుళ్లాయిస్వామి, ఉపాధ్యక్షుడు చెంగలమహేశ్వర సూచించారు. సోమవారం స్థానిక పాతగాంధీచౌక్ వద్ద ఉన్న టౌన్‌బ్యాంకు పాత సమావేశ భవనంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ బ్యాంకు మూలధనం పెంచడానికి కొత్త సభ్యులను చేర్పించడానికి పాలకవర్గ సభ్యులు కృషి చేయలన్నారు. జూన్ 4న పాతగాంధీచౌక్ వద్ద ఉన్న టౌన్‌బ్యాంకు భవనంలో నిర్వహించే జనరల్ బాడీ సమావేశంలో పలు కీలక విషయాలపై చర్చిస్తామన్నారు. సమావేశానికి బ్యాంక్ ఖాతాదారులు, షేర్‌హోల్డర్లు హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు సాధు వెంకటస్వామి, మైనుద్దీన్, పెద్దకోట్ల శ్రీనివాసులు, గిద్దలూరు వెంకటేసులు, పెద్దకోట్ల రమేష్, ప్రవీణ్, బ్యాంకు మేనేజర్ వేదమూర్తి పాల్గొన్నారు.

గాలీవాన బీభత్సం



సిద్దరాంపురంలో మట్టి మిద్దె కూలి గాయపడిన మారేష్

బొమ్మనహాళ్: మండలంలోని సిద్దరాంపురం, కురువల్లి, చంద్రగిరి, బొమ్మనహాళ్, ఉద్దేహాళ్, బండూరు, దేవగిరి గ్రామాల్లో సోమవారం సాయంత్రం గాలీవాన బీభత్సం సృష్టించింది. హోరుగాలులకు కురువల్లి గ్రామంలో చెట్లు విరిగిపడి రెండు విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. అలాగే యలగుండ హనుమంత అనే వ్యక్తికి చెందిన ఇంటి పైకప్పు కూలింది. సిద్దరాంపురంలో మట్టి మిద్దె కూలి మారేష్ అనే వ్యక్తి కాలు విరిగిపోయింది. గ్రామస్తులు అతడిని బళ్లారి విమ్స్ ఆస్పత్రికి తరలించారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మహిళా కూలికి మట్టి గంప ఎత్తుతున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

గుమ్మఘట్ట: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని భూపసముద్రం గ్రామ సమీపంలో ఉన్న చెరువులో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న అమృతసరోవర్‌లో భాగంగా చెరువుల సమగ్ర పునరుద్ధరణ పనులను సోమవారం విప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు, రైతులతో ఆయన మాట్లాడుతూ రూ.33 లక్షలతో చెరువులో వున్న సారవంతమైన మట్టిని రైతుల పొలాల్లోకి తరలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీటీపీకింద ఆయకట్టుకు సకాలంలో సాగునీటిని అందించడంతో రైతులు పంటలు పండించుకుని సంతోషంగా ఉన్నారన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని భవిష్యత్‌లో ఆదరించాలని కోరారు. 40 ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకుంటున్న చంద్రబాబు రాష్ట్రానికి పట్టిన శని విమర్శించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో వర్షాలు రాక ప్రజలు, రైతులు ఇబ్బంది పడ్డారన్నారు. అనంతరం ప్రభుత్వ విప్‌ను గ్రామస్తులు ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిల్, డ్వామా ఏపీడీ జయకుమార్ బాబు, ఏపీఓ సురేశ్, పార్టీ మండల కన్వీనర్ బోయ మంజునాథ, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, నాయకులు గంధవీడి తిప్పేస్వామి, రుద్రప్ప, హంపన్న, శ్రీపతి, శంకర్,అంజి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా సీఎం జగన్



చోళసముద్రంలో రైతులకు స్ప్రేయర్లు అందజేస్తున్న ప్రణయ్‌కుమార్‌రెడ్డి

కూడేరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి రైతులకు అండగా నిలుస్తున్నారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తనయుడు వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ వై.ప్రణయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రధాన మంత్రి కృషి సంచాయి యోజన పథకం కింద డ్వామా ద్వారా మండలంలోని చోళసముద్రం, ముద్దలాపురం గ్రామాలకు 80 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు మంజూరయ్యాయి. సోమవారం ప్రణయ్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి రైతులకు వాటిని పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ చోళసముద్రానికి రూ.2 కోట్ల వరకు మంజూరుగా అందులో రూ.19 లక్షల విలువ చేసే స్ప్రేయర్లు, పీవీసీ పైపులు, టార్పాలిన్లు , స్పింక్లర్లు వచ్చాయన్నారు. ముద్దలాపురానికి రూ.17 లక్షల విలువ చేసే స్పింక్లర్లు, స్ప్రేయర్లు, టార్పాలిన్లు, పైపులు మంజూరయ్యాయన్నారు. ఇప్పేరు చెరువుకు నీటి విడుదలకు కాలువ తవ్వకానికి భూములిచ్చిన రైతులకు రూ.2 కోట్ల వరకూ పరిహారం అందించామన్నారు. కొర్రకోడు నుంచి చోళసముద్రం మీదుగా పి.నారాయణపురానికి సుమారు రూ.5.25 కోట్లతో తారు రోడ్డు వేయించామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్లు పెన్నోబులేసు, పరంధామ, వైస్ ఎంపీపీలు దేవా, సుబ్బమ్మ, సర్పంచులు ధనుంజయ్య, ఓబుళమ్మ, చంద్రశేఖర్, ఎంపీటీసీలు నాగభూషణం, శివలాల్ రెడ్డి, అగ్రిఅడ్వైజరీ మండల చైర్‌పర్సన్ నిర్మలమ్మ, మండల అధ్యక్షురాలు గంగమ్మ, నాయకులు బైరెడ్డి రామచంద్రారెడ్డి, దేవేంద్ర, గంగాధర్, ఎర్రిస్వామి, డ్వామా ఏఓ విశ్వనాథ్‌రెడ్డి, జేఈ ఓబుళపతి, అగ్రోస్ ప్రతినిధి శర్మ తదితరులు పాల్గొన్నారు.

రూ.45 లక్షల అభివృద్ధి పనులకు ఆమోదం



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ శిల్ప

రాయదుర్గంటౌన్: 27 అంశాలతో కూడిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన అజెండాను పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. స్థానిక పురపాలక సంఘం కౌన్సిల్ హాల్‌లో చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అధ్యక్షతన సోమవారం కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా మున్సిపల్ సిబ్బంది అజెండాలోని అంశాలను చదివి వినించారు. అంశాలపై సభ్యుల నుంచి ఎటువంటి అభ్యంతరాలు రాకపోవడంతో దాదాపు రూ.45 లక్షల విలువైన పనులకు సంబంధించి అభివృద్ధి పనులకు ఆమోదం లభించింది. ప్రధానంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పైప్‌లైన్ లీకేజీలు, తాగునీటి సమస్య పరిష్కారానికి నిధులను ఖర్చు చేయనున్నారు. అనంతరం జరిగిన జీరో అవర్స్‌లో పలువురు కౌన్సిలర్లు వార్డుల్లో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తెచ్చారు. సమావేశం అనంతరం మున్సిపల్ ప్యానల్ కమిటీల ఎన్నికకు జరిగిన ప్రత్యేక సమావేశంలో మూడు ప్యానల్ కమిటీలను పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్‌పర్సన్ ప్యానల్ కమిటీ సభ్యులుగా ఎన్.పద్మజ (23వ వార్డు), టి.సాబిరా బి(17వ వార్డు), కె.దేవరాజు(32వ వార్డు), కె.నసీమా(25వ వార్డు) ఎన్నికయ్యారు. అలాగే అపాయింట్‌మెంట్ ప్యానల్ కమిటీ సభ్యులుగా చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, పి.గోవిందరాజులు(28వ వార్డు), శ్రీనివాసులురెడ్డి(4వ వార్డు), లుబ్నా గజాల(27వ వార్డు), నాగవేణి(1వ వార్డు), లావణ్య(11వ వార్డు)ను ఎన్నుకున్నారు. అలాగే కాంట్రాక్ట్ కమిటీ సభ్యులుగా చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి, శారదాదేవి(19వ వార్డు), శ్రీలక్ష్మి(15వ వార్డు), బండి అజయ్(12వ వార్డు), మంజునాథ(6వ వార్డు), డిష్ గోవిందు(21వ వార్డు)ను ఎన్నికయ్యారు మున్సిపల్ వైస్ చైర్మన్లు వలిబాషా, శ్రీనివాసయాదవ్, టీపీఓ మారుతీప్రసాద్, ఆర్ఓ కొండన్న, మేనేజర్ కిషోర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ, హౌసింగ్ ఏఈ జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

మాది మాటల ప్రభుత్వం కాదు..చేతల ప్రభుత్వం

- మంత్రి ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



కంబదూరు: వృద్ధురాలికి సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్



బొమ్మనహాళ్: గోవిందవాడలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

కంబదూరు: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి మాటల ప్రభుత్వం కాదు..మాది చేతల ప్రభుత్వం అని నిరూపించారని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు.సోమవారం మండలంలోని ఐపార్సుపల్లిలో మంత్రి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. మంత్రి మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి నిబద్ధతతను చాటుకున్నారన్నారు. ప్రజలకు జగనన్న మంచి చేస్తుంటే ఓర్వలేక టీడీపీ నాయకులు పచ్చ మీడియా అసత్య ఆరోపణలు చేస్తు ప్రభుత్వంపై బురదజల్లుతున్నారన్నారు.ఎన్ని అసత్య ఆరోపణలు చేసిన ప్రజలు చంద్రబాబును నమ్మే పరిస్థితి లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా జగనన్నను ఆశీర్వదించి మరోసారి సీఎంను చేసుకుందామని ప్రజలను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబు రెడ్డి, బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, నీలి శంకరప్ప, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రామ్మోహన్, పార్టీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్, సచివాలయాల మండల కన్వీనర్ సాకే గంగాధర్, సర్పంచ్‌లు అమర్, శివన్న, చెన్నయ్య, వైస్ ఎంపీపీ తిమ్మరెడ్డి, ఎంపీటీసీలు నీరుగంటి మాధవి, మారెన్న, నాయకులు వెంకటేశులు, కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, భాస్కర్, లోకనాథ్‌రెడ్డి, రాఘవేంద్ర, మల్లేష్, చెర్లోపల్లి గోవింద్, పాతన్న, కొత్తమిద్దెల గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

బొమ్మనహాళ్: రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్దే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన కొనసాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని గోవిందవాడ-1 గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. విప్ మాట్లాడుతూ ప్రజల్లో ఆర్థిక అసమానతలను తొలగించాలన్నదే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమమన్నారు. ఆ దిశగా కులమతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. రాష్ట్రంలో టీడీపీ నాయకులు ఆర్భాటపు, అసత్య ప్రచారాలతో ప్రజలను నమ్మించేందుకు పగటి వేషగాళ్ల అవతారాలెత్తుతున్నారన్నారు. వారి మాయమాటలను నమ్మి ప్రజలు మోసపోయే అయామకులు కాదన్నారు. పాదయాత్ర చేస్తున్న లోకేష్ రాజకీయ అజ్ఞాని అని విప్ కాపు విమర్శించారు. ఇంటి ముంగింటకే సంక్షేమ పథకాలు అందజేసున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, కోఆప్షన్‌మెంబర్ మాబుసాబ్, సర్పంచ్ వన్నూరు స్వామి, నాయకులు వన్నల్లి రామాంజనేయులు, మనోహర్‌శెట్టి, ఆనంద్‌రెడ్డి, రామకృష్ణ, హబీబ్, రాముడు, రాజశేఖర్, సుధాకర్, నుంకేష్, తిప్పేస్వామి, అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యం



రాయదుర్గం: రైతులకు విత్తన వేరుశనగ బస్తాలు అందజేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం/ కణేకల్లు/బొమ్మనహాళ్/ఉరవకొండ/బెళుగుప్ప/కూడేరు/వజ్రకరూరు/శెట్టూరు/బ్రహ్మసముద్రం/కుందుర్పి: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. రాయదుర్గం మండలంలోని 74 ఉడేగోళం ఆర్‌బీకే వద్ద సోమవారం వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, ఎంపీపీ విద్యావతి, సర్పంచ్ దుర్గమ్మ, ఏడీఏ లక్ష్మానాయక్, తహసీల్దార్ మారుతితో కలసి రైతులకు రాయితీ విత్తన వేరుశనగను విప్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో విప్ కాపు మాట్లాడారు. ఖరీఫ్ ఆరంభానికి ముందే రైతులకు సరిపడే విత్తనం, ఎరువులను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిందన్నారు. చంద్రబాబు, కరువు కవలలని, ఆయన అధికారంలో ఉన్నన్నాళ్లు వర్షాలే కురవలేదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, ముఖ్య నాయకుడు బోర్‌వెల్ నాగిరెడ్డి, కో-ఆప్షన్ మెంబర్, దిలావర్‌బాషా, కాంట్రాక్టర్లు ఆర్‌టీ కాంతారెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

- కణేకల్లు -4 ఆర్బీకేలో సోమవారం సబ్సిడీ వేరుశన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, మండల అగ్రిబోర్డు చేర్మన్ ఆలేరి లక్ష్మీకాంతరెడ్డి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టి.కేశవరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, ఏఓ శ్రవణ్‌కుమార్, ఎంపీటీసీ వన్నూరుసా, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, మండల జేసీఏ కన్వీనర్ హనుమంతరావు, నాయకులు మారెంపల్లి నాగరాజు, హెచ్.నాగరాజు, అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు.
- బొమ్మనహాళ్ మండలంలోని దర్గాహొన్నూరు, నేమకల్లు గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు రాయితీ విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్‌లు పరమేశ్వర, వన్నల్లి రామాంజనేయులు, ఎంపీటీసీలు రామకృష్ణ , మనోహర్‌శెట్టి, చిక్కణ్ణ, వీఆర్ఓలు రామన్న, వినయ్ తదితరులు పాల్గొన్నారు.
- ఉరవకొండ పట్టణంలోని ఆర్‌బీకే వద్ద రైతులకు అధికారులు, ప్రజాప్రతినిధులు విత్తన వేరుశనగ పంపిణీ చేశారు. ఎంపీపీ చందాచంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి అశోక్, పార్టీ నాయకులు వద్దే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.
- బెళుగుప్ప వ్యవసాయశాఖ కార్యాలయంలో విత్తన పంపిణీ ప్రారంభించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కుమ్మతి మమత, ఏఓ పృథ్వీసాగర్, సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, మండల అగ్రిబోర్డు చైర్‌పర్సన్ శ్రీనివాస్, సర్పంచ్‌లు రామిరెడ్డి, సాలిబాయి, నాయకులు త్రిలోక్‌రెడ్డి, కరుణాకర్, పురుషోత్తంరాజు, నరిగన్న, గాంగ్యానాయక్, పాతన్న, వీపీఏలు శిల్ప, పవన్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.
- కూడేరులోని వ్యవసాయ గోదాములో విత్తన వేరుశనగ పంపిణీని ప్రారంభించారు. ఎంపీపీ నారాయణరెడ్డి, సర్పంచ్ లలితమ్మ, ఆర్బీకే చైర్మన్ బొజ్జన్న యాదవ్, ఏఓ విజయకుమార్, నాయకులు బైరెడ్డి రామచంద్రారెడ్డి, తిమ్మారెడ్డి, క్రిష్ణప్ప, రామాంజనేయులు, సంగప్ప, మంజునాథ్ రెడ్డి, శంకర్ రెడ్డి, శంకరయ్య, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.
- వజ్రకరూరు మండలంలోని పలు గ్రామాల్లో వేరుశనగ పంపిణీ ప్రారంభించారు. ఎంపీపీ రమావత్‌దేవి, వెంకటాంపల్లి, చాబాల సర్పంచులు భూమా కమలమ్మ , మల్లెల జగదీష్, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు ముస్టూరురెడ్డి, వైస్ ఎంపీపీ సుంకమ్మ, ఎంఎల్‌ఓ తేజేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు కిష్టప్ప, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప, ఎంపీటీసీ పాపన్న , ఏఓ మధుకర్ పాల్గొన్నారు.
- శెట్టూరు మండల కేంద్రంలోని ఆర్బీకే కేంద్రంలో రైతులకు రాయితీ విత్తన వేరుశనగ పంపణీ కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ టి. తిమ్మరాయమ్మ, ఎంపీపీ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ మంజునాథ, ఏఓ సంధ్యాకుమారి, ఏఈఓ అంజినేయులు, నాయకులు హరినాథ రెడ్డి, బొమ్మజ్జి రమేష్, రామకృష్ణ, వీరభద్రప్ప, రామాంజనేయులు పాల్గొన్నారు.
- బ్రహ్మసముద్రంలోని రైతుభరోసా కేంద్రంలో నిర్వహించిన విత్తన వేరుశనగ పంపిణీలో ఎంపీపీ చంద్రశేఖరరెడ్డి, జెడ్పీటీసీ ప్రభావతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, తహసీల్దార్ బాలకిషన్ , ఎంపీడీఓ వెంకటనాయుడు, ఏఓ సరితపాల్గొన్నారు.
- కుందుర్పి మండల కేంద్రంలో అధికారులు, ప్రజాప్రదినిధులు వేరుశనగ పంపిణీని ప్రారంభించారు. ఏఓ మహేష్, జెడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, పార్టీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ పాలాక్షి, సర్పంచ్‌లు మారుతేశ్వరి, హసీనాబి, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జాబ్‌మేళా రేపు

కళ్యాణదుర్గం: స్థానిక ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని జేకేసీలో బుధవారం నవభారత్ ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి.జయరామిరెడ్డి, జేకేసీ కో ఆర్డినేటర్ డాక్టర్ కె.మహేంద్రరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం వారు ఓ ప్రకటన విడుదల చేశారు. సేల్స్ రిప్రెంజేటేటివ్ ఉద్యోగానికి 18-30 మధ్య వయస్సు ఉండాలన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ చదువి ఉండాలన్నారు. నెలసరి వేతనం రూ.10 వేలతో పాటు ఇన్సెంటివ్, కమీషన్ అకామిడేషన్ ఉంటుందని కంపెనీ సీనియర్ డీఎస్ఎం జగదీష్, డాక్టర్ మహేంద్ర రావు తెలిపారు. వివరాలకు 9705906621, 8374448848 నంబర్లను సంప్రదించాలన్నారు.

బయోమెట్రిక్ డివైజర్ల వితరణ

ఉరవకొండ: పట్టణంలోని 5వ సచివాలయంతో పాటు మరి కొన్ని సచివాలయాలకు బయోమెట్రిక్ డివైజర్లను సోమవారం 15వ వార్డు సభ్యుడు, కురుబ సంఘం రాష్ట్ర నాయకుడు వశికేరి మల్లికార్జున వితరణ చేశారు. తండ్రి వశికేరి రాజ్‌గోపాల్ 11వ వర్ధంతి సందర్భంగా సచివాలయాలకు డివైజర్లను సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల సమక్షంలో అందజేశారు. అలాగే పేద ముస్లింల మదరసాలలో వందలాది మంది పిల్లలకు అన్నదానం నిర్వహించారు.

ఆర్డీటీ సెట్‌కు స్పందన

కళ్యాణదుర్గం: పదో తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు కార్పొరేట్ విద్య కోసం రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆర్డీటీ సెట్ -2023కు స్పందన లభించింది. స్థానిక కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆర్డీటీ సెట్ ప్రవేశ పోటీ పరీక్షను స్థానిక ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ లక్ష్మణ్‌రావు, ఏటీఎల్ మీనాక్షి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 298 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాలు కల్పిస్తామని ఆర్డీ తెలిపారు.

పాపంపల్లిలో స్థల వివాదం

కళ్యాణదుర్గం: మండలంలోని పాపంపల్లిలో ఓ వర్గానికి కేటాయించిన స్థలంలో వివాదం నెలకొంది. ఈ సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... పాపంపల్లి గ్రామంలో సర్వే నంబర్‌లో 529 లో గుట్ట పోరంబోకు స్థలం సుమారు 18.55 ఎకరాలు ఉంది. ఇందులో స్థానిక టీడీపీ నాయకుడు ఈరన్న, అతడి కుటుంబీకుడు నరసింహులు 4.44 ఎకరాలకు ప్రభుత్వం నుంచి డి.పట్టా పొందాడు. అయితే ఇదే స్థలంలో గతంలో సుమారు 50 సెంట్లు ప్రభుత్వం ఓ వర్గం అవసరాల కొరకు స్థలాన్ని కేటాయించింది. సోమవారం గ్రామానికి చెందిన రసూల (50) అనే మహిళ మృతి చెందింది. ఆమెను ఖననం చేసేందుకు కుటుంబీకులు ఆ స్థలానికి వెళ్లారు. తన స్థలంలో పూడ్చకూడదంటూ గొల్ల నరసింహులు అడ్డుకున్నాడు. విషయం తెలుసుకున్న వీఆర్వో తిమ్మప్ప, ఏఎస్ఐ రామాంజనేయులు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వివాదస్పదమైన గట్టు పైభాగంలో మృతదేహాన్ని పూడ్చేలా చర్యలు తీసుకున్నారు.

నేడు విత్తన పంపిణీ

విడపనకల్లు: మండలంలోని పాల్తూరు ఆర్‌బీకేలో మంగళవారం ఎంపీపీ, జెడ్పీటీసీ విత్తన వేరుశనగ పంపిణీ చేయనున్నట్లు ఏఓ పెన్నయ్య సోమవారం తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు ఉదయం 9గంటలకు ఆర్‌బీకే వద్దకు రావాలన్నారు.